Reg H 45 Estd 1925
GOLKONDA PATRIKA
HYDERABAD. Dn.

సంపుటి 9 : సంచిక 107
వేదీలు 4 : వెల 0-1-0
హైద్రాబాద్ : గురువారం
19-4-1956

19-4-56

తెలంగాణా జాతీయ దిన పత్రిక

గోలకొండ పత్రిక

100384

సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి ఎం. ఏ:

దయ్యాల చెమ్చా

లండన్, ఏప్రిల్ 18 చెందిపూత కొయ్య చెమ్చా 10 అడుగు లది ఒక పువ్వులకాటి నిలువతోపాటు సెం. 10 డౌనింగ్ స్ట్రీట్‌లో ఈడెన్ ఇంటి ప్రాంతంలో ఆవిష్కరించబడింది. ఇది రష్యా నాయకుల రాకను తిరస్కరణ. ఆంగ్లేయుల సామెత- దెయ్యంతో విందు గడిచేవాడికి పెద్ద చెంచా (కరిచె) కావాలి అని. ఈ చెంచా పై స్టీటీలో 'ఇది తగినంత పొడుగు ఉండకపోవచ్చును.' అని సామ్రాజ్య భక్తులు విలిఖించారు. (యు-పి-ఐ)

చరిత్రాత్మకమైన రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సెషన్ సంపూర్తి

రూపాయికి రెండుమ్ము ప్రావు సేర్లదొడ్డు బియ్యం అమ్మేఏర్పాట్లు

2 సేర్లనన్న బియ్యం రేటు: అసెంబ్లీలో ధరలగూర్చి డా॥ చెన్నారెడ్డిగారి ప్రకటన

హైద్రాబాదు, ఏప్రిల్ 18

నేడు రాష్ట్ర వ్యవసాయమంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డిగారు ఆహార ధాన్యాల ధరల పెరుగుదల ముఖ్యంగా సీజన్ పరిస్థితులనుబట్టి, మొత్తంమీద దేశార్థిక స్థితిగతుల ప్రభావాన్నిబట్టి ఏర్పడిందని అసెంబ్లీలో ఒక ప్రకటనచేస్తూ వివరించారు.

ధరలను తగ్గించేందుకు ప్రభుత్వ గోదాములనుండి ధాన్యం బహిరంగ వేలముద్వారా వర్తకులకు ఇవ్వబడుతున్నదనీ చవుకధాన్యం డిపోల ద్వారా అమ్మకానికి వెయ్యిపల్లాల బియ్యం ఆహార సహాయతా సంస్థకు అప్పగించి బడ్డాయనీ నేడు డా॥ చెన్నారెడ్డి తెలిపారు.

ప్రతిపక్షాల వారి విమర్శలను గురించి డా॥ చెన్నారెడ్డిగారు నేడు అసెంబ్లీలో ఒక వివరణ ప్రకటన చేస్తూ ప్రతి ఏడాదీకూడా యీవంట కాలంలో ధాన్యాల ధరల మార్పులు సహజమేనని అయినా ఇతర అనేక కారణాల వల్ల యీయేడు ధరల పెరుగుదల ఏర్పడిందని 1953 లో కంట్రోళ్ళు ఉన్నప్పుడున్న చిల్లర ధరలకు యిప్పటి ధరలకు అంత పెద్ద తేడాలేదని పేర్కొన్నారు.

కంట్రోలు రోజులలో ధరలు: సన్న బియ్యం రు 73, దొడ్డుబియ్యం రు 61-4-0, తెల్లజొన్నలు 33-4 0, పచ్చజొన్నలు రు 26-12-0. ప్రస్తుత ధరలు: సన్నబియ్యం రు 63-8-0 నుండి రు 70, దొడ్డు బియ్యం రు 46 నుండి 60, తెల్లజొన్నలు రు 42నుండి 46-8 0, పచ్చ జొన్నలు రు. 29 నుండి 33.

ఈ వివరాలను డా॥ రెడ్డిగారు నేడు అసెంబ్లీలో తెలిపారు. బియ్యం ధరలు మాత్రం కంట్రోలు నాటి కన్న తక్కువగానే ఉన్నాయనీ, తెల్లజొన్నల ఖరీదు రు 6 నుండి 9 వరకు, పచ్చజొన్నలు రు 1 నుండి 4 వరకు పెరిగాయనీ ఆయన తెలిపారు. దుకాణదారులకు ఆహార ధాన్యాల నిల్వలు ఇవ్వబడుతాయి. వారికి వల్లాకు రు. 1-10-3 లు కమిషన్ యివ్వడం జరుగుతుంది. అప్పుడు దుకాణదారులు వల్లాదొడ్డుబియ్యం రు. 43-10-3 కు, సన్న బియ్యం రు 58కు అమ్మవచ్చునని కాగా కొనుగోలుదార్లకు దొడ్డుబియ్యం రూపాయికి 2 మ్ము ప్పా పు సేర్లు, సన్న బియ్యం 2 శేర్లు లభిస్తాయనీ వ్యవసాయమంత్రి వివరించారు-

ప్రభుత్వం స్టాకులనుండి విడుదలైన బియ్యం ఎక్కడెక్కడ ఏ వ్యవస్థల కిందా అమ్మేది త్వరగా నిర్ధారించబడగలదనీ యీ వ్యవస్థలనుండి ఒక్కసారిగా కొనుగోలుచారు రు. 3 వరకూ బియ్యం కొనవచ్చునని శ్రీ చెన్నారెడ్డిగారన్నారు. కేంద్రం నుండికూడా బియ్యం, గోధుమ స్టాకులు చిల్లర వర్తకులకు ఇచ్చేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయని ఆయన అన్నారు.

జొన్నల లోటు దేశమంతటా ఉంది. ప్రతి తాలూకాకు 200 నుండి 300 బస్తాల జొన్నలు బఫర్ నిల్వలు సహకార సంస్థలవద్ద ఉండడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందుకు సహకార సంస్థలకు అడ్వాన్సులు ఇవ్వడానికి తలపెట్టబడుతున్నది. 80 శాతం ధాన్యాల ధరలపై 4 శాతం వడ్డీకి వర్తకులకు మిగిలిన 20 శాతం ధర సహకార సంఘాలు పెట్టుకొనేట్లు అడ్వాన్సు లివ్వబడగలవట.

ప్రభుత్వం ధాన్యాల ధరల విషయం శ్రద్ధగా పరిశీలిస్తున్నదనీ అవసరమైతే ప్రభుత్వానికి అవసర వస్తువుల చట్టం (1955) క్రింద అధికారాలిమ్మనని కేంద్రాన్ని కోరగలదనికూడా డా॥ చెన్నారెడ్డిగారు వివరించారు. (యు-పి-ఐ)

భారత రాయబారికి గౌరవం

ఫ్రాన్సు ప్రెసిడెంటుచే

పారిస్, ఏప్రిల్ 18

ఫ్రాన్సులోని భారత రాయబారి సర్దార్ హర్దిత్‌సింగ్ మాలిక్‌కు నిన్న ఫ్రాన్సు అధ్యక్షుడు రెనికూటీ గొప్ప గౌరవాన్ని సమకూర్చారు.

రాయబారి కోటుకు ఉన్నత గౌరవంగల పతకాన్ని తగిలిస్తూ "మనరాయబారవర్గాలలో అత్యంత గౌరవపాత్రుడు, అందరి ప్రేమకూ పాత్రుడు అయినవారిని"గా ప్రెసిడెంటు కూటీ వర్ణించారు.

ఘనతవహించిన భారత దేశం, ఫ్రాన్సు దేశాల మధ్య సుహృద్భావ సంబంధాలిన్నేళ్లపడంలో సర్దార్ మాలిక్ చేసినకృషిని ఆయన అభినందించారు.

భారతరాయబారి తన సమాధానంలో ప్రథమ ప్రపంచ యుద్ధంలో యిక్కడికివచ్చిన నాటినుండీ తనకు ఫ్రాన్సుఅంటే అత్యంత ప్రేమ, గౌరవ భావాలున్నవని అన్నారు. 1949లో తనను ఈ దేశానికి రాయబారిగా నియమించడంతో తన స్వప్నం ఈడేరినదని ఆయనన్నారు.

ఫ్రాన్సు, భారతదేశాలమధ్యగల సమస్యలన్నీ గత ఏడేళ్ల కాలంలో శాంతియుతంగా పరిష్కరించ బడినవని ఆయనన్నారు.

రాయబారి తనకుమారుడు హర్భజన్‌సింగ్ మాలిక్‌ను ప్రెసిడెంటుకు పరిచయంచేశారు.

లోకసభలో ఎస్. ఆర్. బిల్లు ప్రతిపాదన

'బెంగాల్- బిహార్'నుగూర్చి వేరేబిల్లు ప్రవేశపెట్టగలమని పంత్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

భారత ప్రభుత్వ హోం మంత్రి పండిట్ పంత్ నేడు లోకసభలో రాష్ట్రాల పునర్నిర్మాణ బిల్లును ప్రతిపాదించారు. బీహార్- బెంగాల్‌ల సరిహద్దుల భవిష్యత్తుపై మరో ప్రత్యేక బిల్లు తరువాత ప్రతిపాదించ బడుతుందని ఆయన ప్రకటించారు.

ఈ బిల్లు భారత దేశంలోని రాష్ట్రాల పునర్నిర్మాణం, వాటికి సంబంధించిన యితర విషయాలపై ప్రభుత్వ నిర్ణయాలను తెలిపివున్నది-

ఏసభ్యుడైనా ఈ బిల్లును ప్రతిపాదించదలిస్తే వెంటనే అలా చేయవచ్చునన స్పీకర్ అన్నారు-

శ్రీ కమల్‌బోస్ (కమ్యూనిస్టు- పశ్చిమబెంగాల్) తాము ఈ బిల్లు ప్రకృతి విషయమై తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు- మార్చి 16 వ తేదీన సభలో ప్రతిపాదించ బడిన ముసాయిదాబిల్లులో బెంగాల్-బీహారులసరిహద్దుల సవరణల ప్రశ్న ప్రస్తావించబడ లేదన్నారు. అందువలన ప్రస్తుతబిల్లువ్యవస్థ, ఈఅంశంపై మరోబిల్లు ప్రతిపాదించబడే అవకాశమున్నదీ లేనిదీ తెలుసుకోగోరుతున్నానని ఆయనన్నారు-

పండిట్ పంత్ సమాధానమిస్తూ ఈబిల్లు మార్చి 16 వ తేదీన ప్రతిపాదించిన విధంగానే ఉన్నదన్నారు. బీహార్-పశ్చిమబెంగాల్ సరిహద్దుల మార్పిడివిషయమై ఎట్టి మార్పులూ సూచించబడ లేదు. ఆ విషయమై కొన్నిదస్కతులు ఇంకనూ జరుగుచున్నవని శ్రీ పంత్ అన్నారు.

ఆబిల్లుకూడా ప్రస్తుతసమావేశంలోనే ప్రతిపాదించబడుతుందా? అని శ్రీ జోస్ ప్రశ్నించారు.

దానిని ఈ సమావేశంలోనే ప్రవేశపెట్టాలని కానాశిస్తున్నానని కాని ఈ విషయమై గ్యారంటీని ఇవ్వలేనని అన్నారు.

అయితే తిరువాన్కూర్-కొచ్చిన్ రాష్ట్రశాసనసభ రాష్ట్రాల పునర్నిర్మాణబిల్లును పరిశీలించలేదు గనుక లోకసభలో దాన్ని ప్రవేశపెట్టరాదనీ ఆ రాష్ట్రంలో ఎన్నికలుజరిగి శాసనసభ ఏర్పడి బిల్లును పరిశీలించే వరకూ ప్రతిపాదనను వాయిదా వేయాలనీ శ్రీ శేలప్పన్ (పి-ఎస్-పి మదురై) అభ్యంతరం చెప్పారు. దానికి హోంమంత్రి పండిట్ పంత్ జవాబిస్తూ ఎప్పుడయితే రాష్ట్ర పరిపాలనఏర్పడిందో శాసనసభవాళ్ళు లన్నీ నస్సెండయినట్లే కాబట్టి యీ అభ్యంతరానికి న్యాయబద్ధమైన విలువలేదన్నారు. కాబట్టి రాష్ట్ర శాసనసభ చేయవలసిన కార్యక్రమం తా పార్లమెంటు చేయవలసి ఉంటుందని ఆయనఅన్నారు. అంతే కాక గతనెల 16 వ తేదీననే కేరళ శాసనసభ పనిచేస్తున్నప్పుడే యీ బిల్లు పంపబడిందని పంత్ పేర్కొన్నారు.

తత్పశ్చాత్ బిల్లు నేడుప్రతిపాదించ బడింది-

9వ రాజ్యాంగ సవరణ బిల్లు

రాష్ట్రాల పునర్నిర్మాణంకొరకు అవసరమయ్యే అనేక రాజ్యాంగసవరణలనిమిత్తం నేడు 9వ రాజ్యాంగ సవరణబిల్లును కూడా హోంమంత్రి పంత్ నేడులోకసభలో ప్రవేశపెట్టినారు. ఎ-బి-సి రాష్ట్రాల మధ్య శేడా తొలగింపు, రాష్ట్రాలు కేంద్ర పాలితప్రాంతాలను రెండు విభాగాల స్థిరీకరణ, రాజప్రముఖుగిరీల రద్దు, హైకోర్టులు, హైకోర్టు జడ్జీల వ్యవహారాలు, మరికొన్ని ఇతర సవరణలు ఈబిల్లులో ఉన్నాయి.

లోకసభలో వాకౌట్

6 వ రాజ్యాంగ సవరణ బిల్లును ఉపసంహరించుకోడానికి స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ తన ప్రత్యేకాధికారాలను నేడు వినియోగించినందున దినిజాకు పెట్టనందుకు నిరసనగా ప్రతిపక్షాలవారు నలుగురైదుగురు వాకౌటు జరిపారు. 4.1 నిబంధన ప్రకారం స్పీకర్ తన ప్రత్యేకాధికారాన్ని అమలు జరిపారు.

రష్యన్ నాయకులరాకతో భారత కమ్యూనిస్టుపార్టీ బలహీనపడ్డది

అమెరికాపర్యటనలో శ్రీహరిశ్చంద్ర హెడా వివరణ

న్యూయార్క్, ఏప్రిల్ 18

రష్యా నాయకులు బుల్గానిన్, క్రుశ్చేవ్‌ల భారతదేశపర్యటనవలన భారతకమ్యూనిస్టుపార్టీ మరింత బలహీన పడిందని హైద్రాబాద్‌నుండి ఎన్నికయిన పార్లమెంటు సభ్యుడు శ్రీ హరిశ్చంద్ర హెడా అభిప్రాయము వెల్లడించారు.

శ్రీ హెడాస్టేట్ శాఖ ఆహ్వానంపై ప్రస్తుతం 90 దినాల అమెరికా పర్యటనపై యిక్కడికి వచ్చారు- ఆయన రాజకీయార్థిక దృక్కోణాల ద్వారా అమెరికా ప్రజాస్వామ్యాన్ని పరిశీలిస్తున్నారు. శ్రీ హెడా ఇక్కడ ఒక ఇంటర్వ్యూలో రష్యా నాయకుల రాకవలన భారతకమ్యూనిస్టుపార్టీ ఇబ్బందికర పరిస్థితులలో పడిందనీ వారివాదనాంశాలన్నీ నీరైపోయాయనీ పేర్కొన్నారు-రష్యన్ నాయకులు భారత ప్రధాని నెహ్రూతో విదేశాంగ విధానాన్ని, రెండుపంచవర్ష ప్రణాళికలనూ ప్రశంసించారు. అందువలన ఆపాటే భారతకమ్యూనిస్టులు కూడా పాడాల్సివచ్చి ఇరుకున పడ్డారు, ఇదివరకైతే భారత కమ్యూనిస్టులు నెహ్రూను దూషించడానికి ఒంటికాలిమీద లేచేవారు అని శ్రీ హరిశ్చంద్ర హెడా వివరించారు.

మహాత్మాగాంధీతమవిజ్ఞానవర్యస్వం లో అభ్యుదయ నిరోధకుడని బ్రాండుకొన్న రష్యా నాయకులే భారతదేశంవచ్చి మహాత్ముని సమాధిపై పుష్పాంజలినుంచారు. ఇదంతా గమనిస్తే వారిరాకవలన కమ్యూనిస్టు పార్టీ బలహీనపడిందనీ ఇప్పుడు 27 సీట్లునంపాదించిన కమ్యూనిస్టుపార్టీ వచ్చేఎన్నికలలో 10 సీట్లు మాత్రం పొందితేచాలునని శ్రీ హరిశ్చంద్ర హెడా ఇంటర్వ్యూలో అన్నారు.

"విదేశాలకు పుస్తకాలు" ఉద్యమం

మే 1వ తేదీన ఫిలడల్ఫియాలో ప్రారంభం

వాషింగ్టన్, ఏప్రిల్ 18

ప్రపంచ వ్యవహారాల సంఘం వారు అమెరికా సమాచార కార్యాలయ సహకారంతో ఫిలడల్ఫియాలో మే 1వ తేదీనుంచి "విదేశాలకు పుస్తకాలు" ఉద్యమాన్ని ప్రారంభిస్తారు.

విదేశాలలో విద్యాభివృద్ధికి పరికరాలుగా ఉపయోగించే మంచిపుస్తకాలను, అమెరికా జీవితాన్ని, చరిత్రను సంస్కృతిని ఉన్నదున్నట్టుగా చెప్పే పుస్తకాలను ఈ సంఘంవారు నగరమంతటా ప్రోగు చేయడానికి కృషిచేస్తారు.

పిల్లల పుస్తకాలను, స్కూలు పాఠ్యపుస్తకాలను, కాలేజీ పాఠ్యపుస్తకాలను, పది సంవత్సరాల కంటే ఎక్కువ పాతవిగాని టెక్నికల్ పుస్తకాలను, రిఫరెన్సు గ్రంథాలను, మహాకావ్యాలను, నవలలు మొదలయిన వాటిని సేకరించాలని ఆ సంఘంవారు ఆశిస్తున్నారు.

"విదేశాలకు పుస్తకాలు" అనే పేరుతో ఆహార పదార్థాలు, ఇతర సరుకులు అమ్మే షాపులలో గ్రంథాలయాలలో, పాఠశాలలలో, కాలేజీలలో, రైల్వే స్టేషన్‌లలో పెట్టెలను విస్తారచేస్తారు.

"విదేశాలకు పుస్తకాలు" ఉద్యమం, ప్రపంచ వాణిజ్య వారంలోజులలో "ప్రపంచ వ్యవహారాల దినం" అయిన మే23వ తేదీన ముగింపబడుతుంది.

కార్మిక నాయకునికి ఒక మాసం శిక్ష

బొంబాయి, ఏప్రిల్18

ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకుడు, అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు బొంబాయి శాఖ అధ్యక్షుడుఅయిన శ్రీ కె-ఎన్-జోగ్లేకర్‌కు పారిశ్రామిక కోర్టు ధిక్కారనేరానికినేడు ఒకనెల జైలు శిక్షను ఇండియా లేబర్ అపిలేట్ ట్రిబ్యునల్ విధించినది-

పారిశ్రామిక కోర్టు అధ్యక్షుడు శ్రీనాయిక్, శ్రీ జోగ్లేకర్ మరియిద్దరు యూనియన్ సభ్యులపై కోర్టు ధిక్కారనేరాన్ని ఆరోపిస్తూ దరఖాస్తు పెట్టారు-

సరస్వతీ నగర్‌లో శ్రీరామ నవమి ఉత్సవములు

హైద్రాబాద్, ఏప్రిల్ 18

సరస్వతీనగర్ (తూర్పు నల్లకుంట)లో శ్రీ జె. కిషన్‌రావు యింటి ప్రక్క శ్రీరామనవమికి క్రింది కార్యక్రమం ప్రకారం ఉత్సవాలు జరుగుతాయి.

19-4-56 సా॥7గం॥ శ్రీ వాకర్ల వెంకటావధాని గారిచే "శ్రీరామ నవమి" గురించి ఉపన్యాసము సా॥8 గం॥ కొల్లేగల్ శ్రీనుబ్రహ్మణ్యంగారి పార్టీచే కర్ణాటక సంగీతం, సా॥9 గం॥ శ్రీ కె రామకృష్ణశాస్త్రి (నుమిత్ పట్నం)గారిచే హరికథ. 20-4-56 సా॥7గం॥ శ్రీ రామస్వామి గణపతి శాస్త్రిగారిచే శ్రీమద్రామాయణము, సా॥8గం॥ కుమారి త్రిపురసుందరిగారిచే కర్ణాటకసంగీతం 21-4-56 సా॥7గం॥ బేబీగీత- డ్యాన్సు, సా॥7-30 గం॥ శ్రీ దయానంద్ రెడ్డి గారిచే డ్యాన్సు, సా॥8-30గం॥ వీణ, సా॥ 9-30గం॥ ఆదర్శనాట్యకళాపరిషత్తు గారిచే "శ్రీకృష్ణ రాయబారం" నాటకము జాతీయగీతము, 22 4-56 మా॥1గం॥ బీదలకు అన్నదానము.

శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయ జాతీయ ఎన్నికలు 22వ తేదీ సాయంత్రము 6 గంటలకు నిలయభవనములో జరుగును. దీని వివరములు: అభ్యర్థి పత్రముల స్వీకరించుట 21వ తేదీ 6 గంటల వరకు, అభ్యర్థి పత్రముల పరిశీలన 22వ తేదీ, అభ్యర్థుల జాబితా ప్రకటన 24వ తేదీ, విరమణ 26వ తేదీ, ఎన్నికలు 29వ తేదీ.

పరిమితవ్యక్తిత్వంగల నాయకుడు

ప్రజాస్వామ్యంలో అవసరమని డా॥ లోహియా

హైద్రాబాద్, ఏప్రిల్ 18

పరిమిత వ్యక్తిత్వంగల నాయకుడే ప్రజాస్వామ్యం, సోషలిజంలో వాంఛనీయమనీ; అంతేగాని మహోన్నతమైన వ్యక్తినాయకత్వం లేక సమష్టినాయకత్వం ప్రయోజన కరం కాదని అఖిల భారత సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు డా॥ రా మ మ నోహర్ లోహియా అభిప్రాయ పడినారు.

సర్వోదయ సమ్మేళనము

హైదరాబాదు, ఏప్రిల్ 18

నందీపరములో మే 27 నుంచి 29 వరకు జరుగు సర్వోదయ సమ్మేళనములో పాల్గొనువారు ఇంటికి రాయనిమిత్తమై ఐ. జి. రూ3/- లు గాంధీ భవన్ దగ్గరనున్న సమితి కార్యాలయమునకు పంపవలెను. ఈ సమితివారు ఏరోజున విడిచేసను నుండి బయలుదేరుతారో రు 3/-లు చెల్లించినవారికి తెలియ చేయుదురు. పైన తెలిపిన విషయమును గురించి ఏప్రిల్ 30వతేదీలోగా సమితి కార్యాలయమునకు పంపవలెనని భూదాన యజ్ఞసమితినుండి వచ్చినవార్తలవల్ల తెలియుచున్నది.

అభివృద్ధి కేంద్రాల్లో శాసనసభ్యుల పర్యటన

ప్రభుత్వంతరఫున ఆహ్వానిస్తూ ముఖ్యమంత్రి ప్రకటన

హైద్రాబాద్, ఏప్రిల్ 18

ప్రధానంగా బడ్జెట్‌ను, రాష్ట్రాల పునర్నిర్మాణం బిల్లును, మరి 14 బిల్లులను చర్చించిన అనంతరం 41 దినాల హయిద్రాబాదు రాష్ట్ర అసెంబ్లీ సెషన్ నేడు నిరవధికంగా వాయిదాపడింది.

రాష్ట్ర విభజనకు ముందుగా అసెంబ్లీ బిడ్జెటు సమావేశం ఒకటి జూలై ఆఖరుకో ఆగస్టు మొదటి వారంలోనో జరుగుతుందని ముఖ్యమంత్రి నేడు తెలియబరిచారు.

గత నాలుగున్నర సంవత్సరాలలోను ప్రభుత్వంఏమిచేసినదీ, ప్రభుత్వం దండవర్ష ప్రణాళిక పని ఏ విధంగా అమలులోకివచ్చి విజయవంతమైనదీ స్వయంగా గ్రహించదగిలోపేందుకు ప్రాజెక్టులు, ఇతర అభివృద్ధికేంద్రాలలో పర్యటించవలసిందిగా ముఖ్యమంత్రి శాసనసభ్యులను కోరారు. ఈ పర్యటనల ఖర్చు ప్రభుత్వం భరిస్తుందట. శాసనసభ్యులు జట్లుగాగాని అందరూ ఒక్కసారిగా కాని యీ పర్యటనకువెళ్ళ వచ్చునని ఆయన సూచించారు. ఈ పర్యటనా కార్యక్రమ వివరాలను త్వరగా చేసేందుకు తాను 7 గురు సభ్యులు గల ఒక ఉపసంఘాన్ని నియమిస్తున్నట్లుకూడా ముఖ్యమంత్రి తెలియబరిచారు.

ముఖ్యమంత్రి పర్యటనా సూచనకు సభ్యులు నేడు హర్షాన్ని వెల్లడించారు. (యు-పి-ఐ)

గమనిక

నేడు శ్రీరామనవమి సందర్భంగా మా కార్యాలయమునకు సెలవు. కావున రేపటి పత్రిక వెల్వడదు.

గో. ప. మే.

హైద్రాబాద్ ఎకనమిక్సు

ఇన్‌స్టిట్యూట్ బ్రాంచిలో ఏప్రిల్ 19 వ తేదీన ఉదయం 10-30 గంటలకుజరుగు భారత రెండవ పంచవర్ష ప్రణాళికా గోష్ఠిలో రెండవ పంచవర్ష ప్రణాళికను గురించి, ప్రస్తుతము భారతదేశపర్యటనలోనున్న బ్రిటిష్ ఎం. పి. శ్రీ జాన్ స్ట్రాచే; మాజీ మంత్రి, హార్‌వార్డువిశ్వవిద్యాలయ పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్ గ్రాడ్యుయేట్ స్కూలు ప్రొఫెసర్ జె. కె. గాల్బరయ్యా ప్రసంగిస్తారు.

కోమిన్‌ఫారం రద్దు

కారణాల వివరణ: ప్రచారచర్యఅని అమెరికన్‌వర్గాల వ్యాఖ్య

మాస్కో, ఏప్రిల్ 18

అంతర్జాతీయ కమ్యూనిస్టు సమాచార బ్యూరో కోమిన్‌ఫారం రద్దయినట్లు నేడు సోవియట్ ఉప ప్రధాని మికాయన్ ప్రకటించారు.

1947 అక్టోబరు 5వ తేదీన పోలండ్‌లో 9 బిరో పా దేశాల కమ్యూనిస్టు ప్రతినిధులు రహస్యంగా సమావేశమైనప్పుడు కోమిన్‌ఫారం నెలకొల్పబడింది.

1943లో రద్దయిన అంతర్జాతీయ కమ్యూనిస్టుసంస్థ కోమింటర్న్ స్థానాన్ని కోమిన్‌ఫారం ఆక్రమించినది.

కోమిన్‌ఫారం ఇచ్చాట్లో జరిపిన కృషిని అభినందిస్తూ దాని రద్దుకుగల కారణాలు నేడొక అధికారప్రకటనలో ఇలా వెల్లడించబడ్డాయి:

(1) కొన్ని సంవత్సరాలుగా అంతర్జాతీయ పరిస్థితులలో మార్పులు. (2) సోషలిజం ఏ ఒక్కదేశం పరిధిలోనో లేకుండా అంతటా వ్యాపించి ఒక ప్రపంచ విధానంగా విస్తరిల్లడం (3) బిరోపా ఆసియా దేశాలు సోషలిస్టు సోషలిస్టేతర దేశాలూ శాంతి కాముక దేశాలన్నీ కలిసి ఒక విశాలమైన శాంతి విభాగం ఏర్పడడం (4) కాపిటలిస్టు దేశాలమీద ఆధారపడిన దేశాలలోనూ కలోనియల్ రాజ్యాలలోను కమ్యూనిస్టు పార్టీలు తగినంతబలపడి యుద్ధవ్యతిరేకంగా శాంతి స్వాతంత్ర్యాల కనుకూలంగా పోరాడ గలుగుతుండడం (5) శాంతికి సోషలిజానికిగాను పరస్పర సందర్శనను సమైక్యపరచవలసిన అవశ్యకత.

కోమిన్‌ఫారం, రద్దయినప్పటికీ కమ్యూనిస్టుపార్టీలు వర్కర్ల పార్టీలు వివిధ సమస్యలపై సమష్టి చర్చలు జరుపుకుంటూనే ఉండగలవని పేర్కొనబడింది.

1943 లో కోమింటర్న్ (మూడవ ఇంటర్నేషనల్) రద్దుమీదట కోమిన్‌ఫారం ఏర్పడిఉన్నది.

బ్రిటన్, అమెరికాల్లో వ్యాఖ్య

కోమిన్‌ఫారం రద్దు నిన్న జరిగినా దాని ప్రాముఖ్యం ప్రత్యేకత అరిగిపోనివి కావు. కాబట్టి ఇంకు వల్ల కమ్యూనిస్టు పార్టీల ప్రస్తుత సంబంధాలలో మార్పేమీ రాదని బ్రిటన్ వర్గాలవారు వ్యాఖ్యానించారు.

నేడు ప్రారంభం కానున్న రష్యన్ నాయకుల బ్రిటన్ పర్యటనకుపోయే కోమిన్‌ఫారం రద్దు కావడాన్ని అభిజ్ఞులు గమనించారు గాని దీనిలో ఆంగ్లో రష్యన్ చర్చలప్రతిపదిక మారదని కూడా అభిప్రాయపడ్డారు.

రష్యన్ నాయకుల బ్రిటన్ పర్యటన (పాశ్చాత్య రాజ్యాలలోప్రథమ పర్యటన అన్నమాట) సమయంలో కోమిన్‌ఫారాన్ని రద్దు చేయడం పెద్ద ప్రచార చర్య అని అమెరికన్ వర్గాలు భావించాయి. తటస్థ, పాశ్చాత్య రాజ్యాలలోని సోషలిస్టు పార్టీలు కొన్ని ప్రజా సమస్యలపై కమ్యూనిస్టు పార్టీలతో చేతులు కలిపేందుకు యిది ఉద్దేశింపబడిందనీ అదికాక స్టాలిన్ యుగానికి చెందిన అశుభ లక్షణం కూడా ఈ కోమిన్‌ఫారం రద్దులో తొలగింపబడిందనీ అమెరికన్ వర్గాలు వ్యాఖ్యానించాయి. (యు పి-ఐ)



పూనా విశ్వవిద్యాలయం

వైస్ ఛాన్సలర్‌గా జయకర్ స్థానంలో పరంజపె

పూనా, ఏప్రిల్ 18

పూనా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డా॥ ఎం.ఆర్.జయకర్ విశ్వ విద్యాలయాన్ని నెలకొల్పిన నాటినుండి 8 సంవత్సరాల పదవీ నిర్వహణ అనంతరం నేడు పదవి విరమణగావించారు.

డా॥ ఆర్. పి. పరంజపె నేడు వైస్ ఛాన్సలర్ పదవిని స్వీకరించారు.

నూతనమధ్యప్రదేశ్ రాష్ట్రం

ముఖ్యమంత్రులసమావేశంలో చర్చలు

పచ్‌మరి, ఏప్రిల్ 17

మధ్యప్రదేశ్, మధ్యభారత్, వింధ్యప్రదేశ్, భోపాల్‌రాష్ట్రాల ముఖ్యమంత్రులు నాలుగు గంటల పేపు నిన్న యిక్కడ సమావేశమై అక్టోబర్ 2 న ఏర్పడబోయే నూతన మధ్యప్రదేశ్ రాష్ట్ర నిర్మాణానికి సంబంధించిన వివిధ సమస్యల్ని చర్చించారు.

నూతన రాష్ట్రానికి రాజధానిగా భోపాల్‌ను రూపొందించడానికి వారు నిర్ణయించారని తెలుస్తున్నది. జబల్‌పూర్, ఇందోర్, గ్వాలియర్, రేవాలలోకూడ కొన్ని కార్యాలయాలను ఏర్పాటుచేయాలని వారు అంగీకరించారు.

కొత్తచైనా రాయబారి

రాష్ట్రపతికి అధికారపత్ర సమర్పణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

కమ్యూనిస్టుచైనా నూతన రాయబారి శ్రీ జి యీవేళ తన క్రెడెన్షియల్స్‌ను రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్‌కు సమర్పించాడు.

ఈసందర్భంలో కొత్త రాయబారి పండిత్‌జీ మాట్లాడుతూ ఉభయదేశాలమధ్య అభివృద్ధి చెందుతున్న సహకారాన్ని ప్రపంచ శాంతిని సుస్థిరంచేయడానికి ఇరుదేశాలుచేస్తున్న కృషినీ ప్రస్తావించారు.

తన ఉద్యోగవ్యవధిలో ఉభయదేశాలమధ్య మరింత స్నేహ సహకారాలకు కృషిచేస్తానని ఆయన హామీయిచ్చాడు.

రాష్ట్రపతి డా॥ ప్రసాద్ మాట్లాడుతూ ఇండియా, చైనాలమధ్య సాన్నిహిత్యం ఏర్పడుతున్నదని పేర్కొన్నారు. యు.పి.ఐ

వ్యవసాయ శాఖ ఉపమంత్రి శ్రీఅరిగెలరామస్వామి వర్ధన్నపేట, వరంగల్, ఖమ్మం జిల్లాలలోమూడు రోజులు పర్యటనకై ఏప్రిల్ 22 వ తేదీన హైదరాబాదునుండి బయలుదేరి జిల్లా ఏప్రిల్ 25 వ తారీఖున తిరిగి వస్తారు.

కంటి పరీక్ష మరియు కంటి అద్దములు కొనుటకు ఈక్రింది అడ్రసు జ్ఞాపకముంచుకొనుడు

మేనేజర్ డోరూం మరియు కార్ఖానా
డాక్టర్.యస్.ఎం.లుత్ఫుల్లాగారు
కంటి వైద్యులు మరియు
కంటి అద్దముల నిపుణుడు
సుల్తాన్‌బజార్ హైదరాబాద్.దక్కన్.
ఫోన్‌నెం. —— 5277.

దుర్ముఖ సం॥ చైత్ర శు॥ నవమి
మ. 1-54 ఆశ్రే). రా. 12-11
మ. వ. 2-4 కెం, 3-39 వరకు.
(సర్వేషాం శ్రీరామనవమి)
తిథి 9-10 ద్వయం.

ఏప్రిల్ 20 శు॥ దశమి శుక్రవారము మ. 12-3 ముఖ. రా. 11-9 ఉ. వ. 10-38 మొ; 12-10 (ఏకాదశి తిథి)

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3280

1956 ఏప్రిల్ 19
గురు వారము

మన విద్యా సమస్యలు

మన ప్రాంతమున చదువుకున్న వారి సంఖ్య నూటికి పదికన్న మించదు. మొన్నటి వరకు జిల్లాలలో బొత్తిగా విద్యాసౌకర్యములులేకుండెను. పోలీసుచర్య తరువాత, ముఖ్యముగా జనరల్ యెన్నికలు జరిగి ప్రస్తుత ప్రభుత్వము ఏర్పడిన తరువాత, తెలంగాణమున విద్యాభివృద్ధి సౌకర్యాలు అభివృద్ధి అయినవి. అయినను మన అవసరాలతో పోల్చినపుడు ఈ అభివృద్ధి తక్కువేయని చెప్పవచ్చును. నూరు సంవత్సరాలకుపైగా నిర్లక్ష్యము చేయబడిన ప్రజల విద్యాభివృద్ధిని అయిదారు సంవత్సరాలలో పూర్తిగా బాగుచేయుట సాధ్యము కాని పని. గడచిన నాలుగైదు సంవత్సరాలలో ప్రభుత్వము విద్యాశాఖమీద వ్యయము తగినంతగా పెంచినప్పటికిని అది మన అవసరాలకు సరిపోవుట లేదు.

మన రాజ్యాంగ చట్టము ప్రకారము ఆరు మరియు పదునాలుగు సంవత్సరాల మధ్యగల బాలబాలికలకు నిర్బంధముగా, ఉచితముగా చదువు చెప్పించవలసిన బాధ్యత ప్రభుత్వము మీద కలదు. ఈ బాధ్యతను నెరవేర్చవలెనన్నచో ప్రభుత్వము ఉన్నత విద్య మీద ఖర్చు యెక్కువగా చేయుటకు వీలులేదు. అనగా హైస్కూలు మరియు కాలేజి తరగతుల విద్యమీదికన్న ప్రయిమరీ మరియు మిడిల్ స్కూలు విద్య కొరకు ప్రభుత్వము యెక్కువగా బాధ్యత వహించవలసి యున్నదన్న మాట. అందుచేత హైస్కూలు మరియు కాలేజి విద్యావ్యాప్తికొరకు ప్రజలు యెక్కువగా శ్రద్ధ తీసుకొని ఆర్థిక భారమును వహించవలసిన అవసరము ఉన్నది.

తెలంగాణములో ఈ నాడు విద్యావ్యాప్తికి అవసరానికి తగినన్ని అవకాశాలు లేవు. ఒక్క హైద్రాబాదు నగరమును వదలిపెట్టినచో పది జిల్లాలలో ఒకటే కళాశాల కలదు. అది కూడ నిరుటి వరకు ఇంటర్మీడియట్ కాలేజీగానుండి ఈ సంవత్సరమే డిగ్రీ కాలేజీ అయినది. మొత్తము పది జిల్లాలలో ఒకటే పోలిటెక్నిక్ ఇన్‌స్టిట్యూటు కలదు. అది కూడ ఈ సంవత్సరమే ప్రారంభమైనది. మన జిల్లాలలో వృత్తి విద్యావకాశాలు బొత్తిగా లేవని యే చెప్పవచ్చును. తాలూకాకొక ఉన్నత పాఠశాలయైనను లేదు. బాలికలకు విద్యాసౌకర్యాలు మరీ అధ్వాన్నముగానున్నవి. విద్యారంగమున ప్రయివేటు సంస్థలు మన ప్రాంతమున మిక్కిలి తక్కువ. మొత్తము తెలంగాణములో ప్రయివేటుగా నిర్వహింపబడుచున్న మహిళా కళాశాల ఒక్కటే. అదికూడ హైద్రాబాదు నగరములోనే కలదు. దాని వయస్సు రెండు సంవత్సరాలు మాత్రమే. జిల్లాలలో బాలికల కొరకుగాని, బాలురకొరకుగాని ప్రయివేటు కళాశాలలు లేనేలేవు. తెలంగాణ జిల్లాలలో ప్రయివేటు ఉన్నత పాఠశాలల సంఖ్య మొత్తము ఎనిమిదికన్న మించదు. ఇది చాలా విషాదకరమైన పరిస్థితి.

గడచిన సంవత్సరము కాలేజీలలో సీట్లు దొరకక హతాశులైనవిద్యార్థులసంఖ్య వందలలో నున్నది. హైస్కూలు తరగతులలో ప్రవేశము దొరుకని విద్యార్థుల సంఖ్యకూడ మిక్కిలి పెద్దదిగ నున్నది. ఇటువంటి పరిస్థితులు ప్రయివేటు విద్యా సంస్థలు ఎక్కువ కావలసిన ఆవశ్యకతను నిరూపించుచున్నవి. జూన్‌కు ఇంక రెండు నెలలుమాత్రమే వ్యవధియున్నది. త్వరలోనే హైస్కూళ్ళలోను, కాలేజీలలోను బాలబాలికలకు సీట్ల సమస్య మనను ఎదుర్కొననున్నది. అందుచేత విద్యాభిమానులు ఈ విషయమై శ్రద్ధ వహించుట అవసరము.

ఈ సంవత్సరము ఖమ్మం, నల్లగొండ, కరీంనగరములలో ప్రయివేటుకళాశాలలు ప్రారంభము కాగలవని తెలియుచున్నది. ఇది సంతోషకరమైన వార్త. కొంత కాలము క్రింద నిజామాబాదులోకూడ ప్రయివేటు కళాశాల స్థాపనను గూర్చి వార్తలు విని యున్నాము. ఏమైనదో కాని తిరిగి ఆ ప్రస్తావనయే వినబడుటలేదు. తెలంగాణమున ఉన్నత పాఠశాలల సంఖ్య చాలా అభివృద్ధి చెందవలసియున్నది. అనేక ప్రాంతాలలో పిల్లల తల్లిదండ్రులు చదువు చెప్పించు అవకాశములు లేక బాధపడుచున్నారు. కనీసం తాలూకాకొక ఉన్నతపాఠశాలయైనను, జిల్లాకొక కళాశాలయైనను వెంటనే ఏర్పడకపోయినచో ముందు తరముల అభివృద్ధి అంధకార బంధురముగా కన్పించుచున్నది.

రైల్వేలలో అవినీతి నివారణ

అయిదుగురికి శిక్షలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

రైల్వేలలో అవినీతి నివారణ కార్యక్రమం క్రింద భారత ప్రభుత్వానికి చెందిన ప్రత్యేక పోలీసు శాఖ జరిపిన కృషి ఫలితంగా, 1955 మార్చితో ఆఖరైన మూడు నెలలలోనూ మొత్తం అయిదుగురికి శిక్ష విధించబడిందని రైల్వే మంత్రిత్వ శాఖ యీనాళ అధికార రీత్యా ప్రకటించింది. వీరిలో ఒకహవల్దార్, వాచ్ అండ్ వార్డు, గూడ్స్ గుమస్తా, స్టోర్ గుమస్తాలు వున్నారు.

లంచాలు పుచ్చుకున్నందుకుగాను వీరిపై కేసులు పెట్టబడ్డాయి. ఈ నేరాలు ముద్రాసు, కనర్గాల్, లక్నో, కాకూర్ గుంటూరు, సీతావర్సిలలో జరిగాయి. మూడు నెలలనుండి రెండేళ్లవరకూ వారికి జైలు శిక్ష విధించబడింది. వారిపై విధించబడిన జరిమానాల మొత్తం 2,300 రూపాయలు.

అధికోత్పత్తి, ఆరోగ్యాభివృద్ధి

కమ్యూనిటీ ప్రాజక్టు సాధించిన కృషి

హైద్రాబాద్, ఏప్రిల్ 18

నిజామాబాద్ జిల్లాలోనిబోథన్, బాన్సువాడ తాలూకాలలో కమ్యూనిటీ అభివృద్ధి ప్రాజక్టులు సాధించిన ప్రయోజనాలలో ఉత్పత్తి పెంపుదల, ఆరోగ్యాభివృద్ధి ముఖ్యమైనవని అధికార సమీక్ష ద్వారా తెలుస్తున్నది.

ఆ ప్రాంతంలో ఎకరానికి పండే వరిపంట 15 మణుగులనుండి 25 మణుగులకు పెరిగింది- ఒక భూదాన సేద్యదారునికి వరిపంట పోటీలో ప్రథమ బహుమతి లభించినది. మలేరియా వ్యాధి తగిలిన కేసులు 95 శాతి నుండి 5 శాతికి తగ్గిపోయినవి.

సుమారు 27,000 ఎకరాల భూమి జపాను పద్ధతి వరి సేద్యం క్రిందనున్నది. 13 శాత చెరువులకు మరమ్మతులు చేయడం జరిగింది. అవి 9,400 ఎకరాల భూమికి నీటి పారుదల సౌకర్యాన్ని కలుగజేస్తున్నవి. 84 క్రొత్త బావులు త్రవ్వబడినవి. 16 నూతన పాఠశాలలు నెలకొల్పబడి, 39 ప్రాథమిక పాఠశాలలు బేసిక్ శిక్షణ పాఠశాలలుగా మార్చబడినవి. 34 మైళ్ల పక్కారోడ్లు వేయబడినవి. 82 గ్రామీణ గృహాలు, 95 విశాల మండలులు ఏర్పాటుచేయబడినవి. గత మూడున్నర సంవత్సరాలలోనే ఈ అభివృద్ధి అంతా సాధింపబడింది.

బాలంటరీ కాయకష్టం రూపంలో ఒక లక్ష, రొఖ్కం రు. 75,600 గ్రామస్థులిచ్చారు.

(యు- పి- ఐ-)

హైద్రాబాదా స్టేట్ ప్రింటర్స్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి శ్రీ పులి మల్లిఖార్జున్ ఏప్రిల్ 21 వ తేదీ సాయింత్రం 7 గంటలకు దీపక్ మహాల్‌కు ఎదురుగా నారాయణగూడలోగల సంఘ కార్యాలయంలో ముద్రణలోని "కాస్టిగ్"పద్ధతుల్ని గురించి ప్రసంగిస్తారు.

ఇండియా - పాకిస్తాన్ సరిహద్దుల నిర్ణయం

ఉభయదేశాల సర్వేయర్ల సమావేశంలో అక్టోబరు 1 నుండి పని ప్రారంభించ నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

ఇటీవల ఢిల్లీలో సమావేశమైన ఇండో- పాకిస్థాన్ సర్వేయర్ జనరల్‌ని అక్టోబర్ 1వ తేదీన పశ్చిమపాకిస్థాన్ సరిహద్దులో పంజాబ్ సరిహద్దుల్ని సరిచేయడానికి పనుల్ని ప్రారంభించాలని నిర్ణయించినట్లు ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదత్ అలీఖాన్ నేడు లోకసభలో ఒకప్రశ్నకు జవాబిస్తూ తెలియజేశారు-

ప్రధానిసెహగా అనుబంధప్రశ్నలకు జవాబిస్తూ ఈ సమావేశం సాంకేతిక స్థాయిలో జరిగిందని, రాజకీయ ప్రశ్నలతో దానికి సంబంధం లేదని అన్నారు. అభిప్రాయ భేదాలు వస్తే సర్వేయర్లు ఆ విషయాన్ని ఉభయ ప్రభుత్వాలకు నివేదిస్తారు.

జమ్మూ, కాశ్మీర్ గాక సరిహద్దుపొడవు 1503, మైళ్ళని ఆయన నన్నారు. అందు 30 మైళ్ళలో నీరు ఉన్నందున సరిహద్దును పేర్కొన నవసరంలేదు. 690 మైళ్ళవరకు దేశ విభజనకు ముందే పేర్కొనడం జరిగింది. విభజనా నంతరం నాలుగు మైళ్ళకే గుర్తింపు జరిగింది. ఇక 779 మైళ్ల దూరంలో సరిహద్దును గుర్తించవలసి ఉంది.

తూర్పుబెంగాల్ సరిహద్దును నిర్దేశించే కృషి 1950 నుండి జరుగుచున్నదని సాదత్ అలీఖాన్ అన్నారు.

కరీంనగర్ డి.సి.సి. కార్యదర్శిఆరోపణలవల్ల సుంకిశాలూకా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజీనామా పత్రాన్ని వ్రాసిబహిర్గతపరిచిన వార్తలవల్ల తెలుస్తున్నది.

భారతదేశ అభ్యుదయం

యుగాండా నాయకుని ప్రశంస

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

"ఉన్న వాటిని సద్వినియోగపరచి, స్వయంకృషితో దేశాభ్యుదయాన్ని సాధించండి" అనే మహత్తర సందేశాన్ని భారతదేశ నాయకుల వద్దనుంచి కొనివచ్చానని యిటీవలభారతదేశంలో పర్యటించి స్వదేశానికి తిరిగివెళ్ళిన యుగాండా సౌహార్ద సంఘ నాయకుడు డాక్టర్ ఇ.యమ్.కె. ముర్రాజీ నైరోబీలో ఒక ప్రకటనచేశారు. అహింస ద్వారా తప్పితే ఇతర మార్గాల ద్వారా భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించివుండేదికాదని భారత ప్రజల పరమ విశ్వాసమని కూడా ఆయన పేర్కొన్నారు.

ప్రత్తిగింజల నూనెపై పన్ను తగ్గింపు

లోకసభలో దేశ్‌ముఖ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

ప్రత్తిగింజల నూనెపై పన్నునగానికి తగ్గించబడాలని,అనగా పౌండుకు 3 పైసలకు తగ్గించడానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆర్థికమంత్రి శ్రీచింతామణి దేశ్‌ముఖ్ నేడు లోకసభలో ప్రకటించారు.

ఫైనాన్సు బిల్లును లోకసభలో ప్రతిపాదిస్తూ శ్రీదేశ్‌ముఖ్ నిన్న నూతన పన్నుల ప్రతిపాదనల్ని ప్రకటించారు.

వృత్తి సంస్థలు, రిజిష్టర్డు సంస్థలకు కూడా కొన్ని పన్నులు తగ్గించబడినవి.

భారతదేశంలో భూసంస్కరణలు

ఆదాయాలలోని వ్యత్యాసాన్ని తొలగించడానికి ప్రభుత్వ సంకల్పం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రి శ్రీచింతామణి దేశ్‌ముఖ్ నేడు లోకసభలో ఆర్థికశాఖ పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ వచ్చే కొద్ది సంవత్సరాలలోనూ ఆదాయాలలోగల వ్యత్యాసాలను తొలగించడానికై భూ సంస్కరణలను ప్రభుత్వంతీర్దేశిస్తున్నదన్నారు.

ప్రస్తుత బడ్జెటులో విశ్వర్యంలేక ఖర్చుపై పన్నేమీ లేనందున వచ్చే ఐదేళ్ళవరకు అట్టిపన్నులు విధించబడవని నిర్ధారణ అవుతుందని ఆయన నన్నారు.

జాతీయాభివృద్ధి కౌన్సిల్ ఆమోదంతో అన్ని ప్రాజక్టులలోనికి దత్యాప్తు చేయడానికి ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించడం జరుగుతుందని శ్రీ దేశ్‌ముఖ్ ప్రకటించారు.

లండన్‌కు రష్యా నాయకుల చేరిక

లండన్, ఏప్రిల్ 18

సోవియట్ ప్రధాని బుల్గానిన్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి క్రుశ్చేవ్‌లుగల నౌక నేడు బ్రిటన్ చేరుకొన్నది.

వారు నౌకాశ్రయం నుండి లండన్ విక్టోరియా స్టేషన్‌కు ప్రత్యేక రైలులో వెళ్ళారు. అక్కడ వారు ప్రధాని ఈడెన్, విదేశాంగ మంత్రి సెల్విన్ లాయిడ్‌నుకలుసుకొన్నారు.

గ్రామపంచాయితీల బిల్లుకుఅసెంబ్లీఆమోదం

హైద్రాబాద్, ఏప్రిల్ 18

హైద్రాబాద్ రాష్ట్ర శాసనసభ నేటి ఉదయంసమావేశమైనప్పుడు స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీగోపాల్‌రావు ఎక్బోటే ప్రతిపాదించిన హైద్రాబాదు గ్రామపంచాయితీల బిల్లును ఆమోదించినది.

ఈబిల్లుఅధికారవికేంద్రీకరణకు గ్రామ రిపబ్లిక్‌లస్థాపనకు తంతగానోదోహదంచేస్తుందని సభలో అన్ని వర్గాలవారూ ప్రశంసించారు.

1951 హైద్రాబాద్ గ్రామపంచాయితీల చట్టాన్ని రద్దుచేసే ఈ బిల్లు పంచాయితీలు సమర్థవంతంగాపని చేస్తూ స్థానిక ప్రభుత్వానికి మూలాధారమైన అంగాలు పనిచేయడానికి అవకాశమిస్తుంది. 1000 లేక అంతకు పైగా జనాభాగలప్రతిగ్రామానికీ గ్రామసభను ఏర్పాటుచేయడానికి బిల్లు ఉద్దేశిస్తుంది. దీనిలోవయోజనులందరూ ఉంటారు. వారు గ్రామపంచాయితీని ఎన్నుకొంటారు. నామినేషన్ల పద్ధతి పూర్తిగా తొలగించబడింది. చిన్నచిన్న సివిల్ మరియు క్రిమినల్ కేసుల పరిష్కారములో పూర్తి అధికారాలుగల న్యాయపంచాయితీల ఏర్పాటుకు అవకాశం కల్పించబడుతుంది. కొన్ని రెవిన్యూ కేసుల్ని కూడా ఈపంచాయితీలు విచారిస్తాయి. ప్రతి గ్రామపంచాయితీలో కన్సిలియేషన్ బోర్డునెలకొల్పబడుతుంది.

భూమి రెవిన్యూలో 15 శాతిని ప్రభుత్వం యిస్తుంది ఇదిగాక స్థానిక పన్నులలో 50 శాతి ప్రతి గ్రామపంచాయితీకి సమకూర్చబడుతుంది. ఈ కారణంగా గ్రామపంచాయితీలు ఆర్థికంగా పటిష్టం కాగలవని భావించబడుతున్నది.

మొత్తం 44 సవరణలలోనూ స్థానిక స్వపరిపాలనామంత్రి ప్రతిపాదించిన 17 సవరణలు ఆమోదించబడినవి.

ఈముఖ్యమైన బిల్లుపై సభలో చర్చ జరుగుచుండగా ఒకసారి కోరడంలేకపోవడంవలన కార్యక్రమాన్ని స్పీకర్ కొంతసేపువాయిదా వేశారు.

శ్రీ కె. ఎల్. నరసింహారావు, ఆరుట్ల లక్ష్మీనరసింహమూర్తి, కె. వెంకట్రామారావుగారలు చర్చలో పాల్గొన్నారు.

మజ్‌దూర్ సభ సమ్మె వాయిదా

సికింద్రాబాద్, ఏప్రిల్ 18

సికింద్రాబాద్ కంటోన్మెంటు మునిసిపల్ మజ్‌దూర్‌సభ సర్వసభ్య సమావేశం నిన్న జరిగి నప్పుడు ప్రావిడెంట్ ఫండ్ ప్రశ్నపై విచారణ జరుగుచున్న దృష్ట్యా ప్రతిపాదిత సమ్మెను మే 31వ తేదీవరకూ వాయిదా వేయడానికి నిర్ణయించడం జరిగింది.

పశ్చిమాఫ్రికాలో భారతీయ వస్తు ప్రదర్శనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

గోల్డుకోస్టులోని అక్రా అనే చోట ఈ నెల మూడవ వారంలో భారతీయ వస్తు ప్రదర్శనం ఒకటి ఏర్పాటు చేయబడుతుంది. తర్వాత అది నైగేరియాలోని లాగోస్‌కు తరలింపబడుతుంది.

యంత్రాలు, ఇంజనీరింగు పనిముట్లు, విద్యుచ్ఛక్తి పరికరాలు, ఇనుము ఉక్కుసామానులు, సైకిళ్ళు, ఆటవస్తువులు, ఫౌంటెన్ కలాలు, వార్నీషులు, ఫర్నీచరు మొదలైనవి ప్రదర్శింపబడుతాయి.

మిల్లువస్త్రాలు, నేత వస్త్రాలు, ఉన్ని వస్త్రాలు, చేతివృత్తులకు సంబంధించిన వస్తువులుకూడా అందులో ప్రదర్శింపబడతాయి.

అదుగో చూడండి!
నిర్మాలిన్యమునకు చిహ్నం!!
దక్కన్ జ్యోతి!!!

సర్వశ్రేష్ఠమైన మైదా, రవ్వ, సొజ్జ, మంచిపిండి.

ఏజెంట్లకు వ్రాయండి:

ది
దక్కన్ ఫ్లోర్ మిల్స్ లిమిటెడ్
బారంగాబాదు-(ద)
A. A.

టెండరు నోటీసు

ఈ క్రిందనుదాహరించిన సప్లయిని 1956 ఏప్రిల్ 25 వ తేది మధ్యాహ్నము 12 గం॥ లోపు ఈ క్రింద సంతకము చేసినవారికి అందునట్లు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

1. క్రొత్త వెదురు చాపలు 7'X5'	25,000; నెంబర్లు
2. క్రొత్త బల్లీసులు 4' వ్యాసము 12' నుండి 14'	3,000 „
3. క్రొత్త వెదుళ్ళు 2'' మందము 12' నుండి 14'	40,000 „

పూర్తి సప్లయి 1956 మే ఆఖరుకు పూర్తి చేయవలెను.

ప్రతి టెండరుతో ఐ. జి. రు. 2,000/- పైన పేర్కొనబడిన అన్నిటినుండి ప్రతీది రెండు నమూనాలు జతపరచి పంపవలెను.

ఏ కారణములు చూపకయే ఏ టెండరునైన పూర్తిగా కాని లేక సగము గాని అంగీకరించుట లేక నిరాకరించుటకు హక్కుగలిగి యున్నాము మరియు వ్యాపారనిర్వహణ పూర్తిచేయబడును.

ఆబిడ్‌రోడ్, హైద్రాబాద్.
మేనేజింగ్ ఏజెంట్
ది నిజాంసుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్.

జి. రఘునాథ్‌మల్ బ్యాంక్ లిమిటెడ్

హైద్రాబాదు రాష్ట్రములో కెల్ల పురాతన సంస్థ.

అన్ని విధముల బ్యాంకింగ్‌లో శ్రేష్ఠమైనసర్వీస్ సదుపాయము లిచ్చును.

ప్రయాణ సదుపాయముల శాఖ.

రైలు, ఓడ లేక విమానముల మీద ప్రయాణముచేయుటకు మీకు ఏర్పాటులు చేయుటకు సంస్థలు.

అన్ని ఆబిడ్‌రోడ్, (Saba)
హైద్రాబాదు-(ద)

జిల్లాల ఆర్డర్లు అతి త్వరితముగా పంపబడును.

మీకు కావలసిన ఔషధములు ఆర్డరు చేయుండి.

మా ధరలు చాల సరసమైనవి. మీకు కావలసిన ఔషధములన్నియు మేము జారీచేయగలము.

రాయల్ మెడికల్ హాల్

అఫ్జల్‌గంజ్, హైద్రాబాద్.

ఫోన్: 4380.

A. A.

టెండరు నోటీసు

నిజాంసుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్: షక్కర్‌నగర్ జనరల్ మేనేజరుకు 1,000 టన్నుల ఎండుమంట చెరుకు (మోహ, లేకు లేక, గైరి మాత్రము) 1956 ఏప్రిల్ 25 వ తేది మధ్యాహ్నము 12 గం॥ లోపు ఈక్రింది షరతుల ప్రకారము, దిగువ సంతకము చేసిన వారికి సప్లయిచేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

1. ఎండు కట్టె అనగా ప్రదేశమునకు సప్లయిచేయు తేదీకి మూడుమాసములు; అంతకుముందుగా కోసిన కట్టెఅయి యుండవలెను. కంట్రాక్టరు పచ్చికట్టె సప్లయిచేయుట సంభవించిన అట్టి సప్లయి కట్టెనుండి 25% తూకము తగ్గించబడును.
2. సప్లయిచేయు కట్టెయొక్క సైజు 4' నుండి 6'అ పొడవు 4''-5'' అంగుళముల, వ్యాసము గలిగియుండవలెను. కంట్రాక్టరు ఎక్కువ సైజుగల కట్టె 25% కంటె ఎక్కువ సప్లయి చేయకూడదు. ఏకారణమువల్లనైన ఎక్కువ శాతము సప్లయిచేసిన, ఎక్కువసైజు సప్లయి కోత కట్టె మొత్తముయొక్క సరియైన కోతఛార్జిని కంట్రాక్టరుకు జమకట్టబడును.మందముతక్కువసైజుకట్టె అంగీకరించబడదు
3. పూర్తి సప్లయి 1956 జూన్ ఆఖరుకు పూర్తిచేయవలెను.
4. ప్రతి టెండరు ఐ. జి. రు. 1,000/- డిపాజిట్‌తో జతపరచవలెను.

మేనేజింగ్ ఏజంట్

ఆబిడ్ రోడ్. నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్.
హైదరాబాద్-(ద).

అమ్మకమునకు

మా షక్కర్ నగర్ ఫ్యాక్టరీయందు ఈ క్రింద చూపబడిన పాత టైర్లు మరియు బ్యాటరీలు కొనుటకు సీల్డు టెండర్లుకోరబడుచున్నవి. టెండర్లు 1956 ఏప్రిల్ 27 వ తేది మధ్యాహ్నము 12 గం॥ లోపు చేరవలెను. పైవస్తువులు 1956 ఏప్రిల్ 20 నుండి 25 వ తేదీ మధ్యన మా ఫ్యాక్టరీ యందు తనఖీ చేసుకొనవచ్చును.

టైర్లు:-

8.25 X 20	.....	5.
34 X 7	.....	7.
32 X 6	.....	34.
6.00 X 16	.....	39.
30 X 5	.....	1.
500 X 19	.....	1.
7.10 X 15	.....	2.
6.70 X 15	.....	1.
5.75 X 16	.....	1.
9.00 X 13	.....	1.
		92

బ్యాటరీలు:-

12. వోల్టుస,	... ...	2.
6. „	... ...	32.
మోటారు సైకిల్ బ్యాటరీ	...	1.
		35

ఏ కారణము చూపక ఏ టెండరునైనను పూర్తిగా గాని లేక సగభాగముగాని అంగీకరించుట లేక నిరాకరించుటకు హక్కుగలిగియున్నాము. మరియు వ్యాపార నిర్వహణ కూడ పూర్తిచేయబడును.

సేల్సు డిపార్టుమెంట్.

ఆబిడ్ రోడ్ ది నిజాంసుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్.
హైదరాబాద్.

సౌఆలీన్ (రిజిష్టర్డు)

(గొంతుక, రొమ్ము బాధోపశమన నివారక చికిత్స)

మామూలు దగ్గుల మూట కేమి దమ్ము, నిమోనియా సంధిశ్లేష్మము కూడ సునాయాసముగా మాన్పును. తెమడవచ్చు దగ్గులను, పొడిదగ్గులను కూడ, దూరము చేయును. కఫము మరియు యితర విషకరముల నుండి ఊపిరితిత్తులను, రొమ్ము భాగములను కాపాడును. గొంతు గుర గుర దూరముచేయును. పడిశము వలనను, తదితర కారణములచే గొంతుక ధ్వని బోరు పడిన వానిని సరిచేయును. మా సౌఆలీన్ స్త్రీ పురుషులకు, పిల్లలకు వృద్ధులకు అందరికి యేకగ్రీవముగా తారకమంత్రమువలె గుణమునిచ్చును. పూర్తి వివరములు మందుతోనహా దొరకును.

వెల సీసా 1 కి 1-0-0.

ఇతర మందులు గొంతుక పరకుగల తెమడను శుభ్రపరచి తాత్కాలిక సౌఖ్యము నిచ్చును. కాని ఊపిరితిత్తులను శుభ్రపరచ నేరవు.

సౌఆలీన్ గొంతుక భాగమునేగాక ఊపిరితిత్తులలోని గాలి గూల్లలో గల జిగటును శుభ్రపరచి సంపూర్ణమైన సుఖము నిచ్చును.

అహ్మద్ అండ్ కంపెనీ

హైదరాబాద్ రాష్ట్రమునకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
హాందర్ద్ దవాఖానా (ట్రస్టు) (ఢిల్లీ)
మొజంజాహీ మార్కెట్ వద్ద, టూలిచౌకీబజార్, హైదరాబాద్-(ద)

సంక్షిప్త వార్తలు

ద్వితీయ ప్రణాళికా కాలంలో గొట్టపు బావులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

ద్వితీయ ప్రణాళికా కాలంలో 24 కోట్ల రూ. ఖర్చుతో, 14 రాష్ట్రాలలోను సుమారు3,756 గొట్టపుబావులు తవ్వబడతాయి.

ప్రస్తుతం ఈ శూన్య నరిహద్దుప్రాంతంలో అమలు సమాజాభివృద్ధి కార్యక్రమాలు మొత్తం 61,432 మంది జనాభాగల 203 గ్రామాలలో అమలు జరుపబడుతున్నాయి.

మహిళల పొదుపు ఉద్యమం ద్వారా ఇప్పటివరకు రెండున్నర కోట్ల రూపాయలు సేకరించబడింది.

లఘుపరిశ్రమలకు ఆర్థిక సహాయం కల్పించే నిమిత్తం ఇండియా ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు సుమారు 20 కోట్ల రూ. ధనం మంజూరు చేయడానికి సంకల్పించింది.

చమురు తవ్వకంలోనూ యితర ప్రక్రియలలోనూ శిక్షణపొందే నిమిత్తం భారతీయ సాంకేతిక నిపుణులను విదేశాలకు ఇట్లు ఇట్లుగా పంపడానికి నిశ్చయించబడింది.

కోహినూర్ గాజుఫ్యాక్టరీ పనివారలు

హైదరాబాదు, ఏప్రిల్ 18

హైదరాబాదు ఐ. ఎన్. టి. యు. సి. శాఖనుండి వచ్చిన వార్త ప్రకారము కోహినూర్ గాజు ఫ్యాక్టరీ మేనేజిమెంటు ఆ ఫ్యాక్టరీలో పనిచేయుచున్న కార్మికులకు ఏప్రిల్ 1 వ తేదీనుండి హాలీసిక్రాజీతాలకు బదులు ఐ జి.లో ఇచ్చుటకును, ఉత్పత్తి బోనస్సులను, 1955 సంవత్సరములో మిగిలియున్న బోనస్సులను సెలజీతములోని బేసిక్ జీతములో సగము ఇచ్చుటకును అంగీకరించినది.

వాటర్‌వర్క్సు కార్మికుల సమ్మె

హైదరాబాద్, ఏప్రిల్ 18

హైదరాబాద్ వాటర్‌వర్క్సు శాఖకార్మికులు ఏప్రిల్ 30వ తేదీన ఒకరోజు సమ్మెచేయడానికి నిశ్చయించారు. కన్సిలియేషన్ ఫలితాంశాలను అధికారులు అమలుపరుచడానికి జాప్యంచేస్తున్నందుకునిరసనగా యీసమ్మె జరుగగలదు.

తాత్కాలికోద్యోగులను శాశ్వతపరచాలనీ, నివాసస్థలాలు, సైకిల్ అలవెన్సు, రెయిన్‌కోట్లు, అధికకరపుభృతి, ప్రావిడెంట్‌ఫండ్ కల్పించాలని కార్మికులు కోరుతున్నారు. యు-పి-ఐ

వినాయకరావు విద్యాలంకార్‌కు 41 వేల పర్సు బహూకరణ

హైదరాబాద్, ఏప్రిల్ 18

హైదరాబాద్ ఆర్యప్రతినిధిసభ ఆధ్వర్యాన తిలక్ మెమోరియల్ హాలులో ఏప్రిల్ 23న రాష్ట్ర పర్యాశ్రమలమంత్రి శ్రీ వినాయకరావు విద్యాలంకార్ 61వ జన్మదినోత్సవం జరుపబడి రు. 41 వేల పర్సు బహూకరింపబడనున్నది. ఈ సభకు స్పీకర్ శ్రీ కాశీనాథరావు వైద్య అధ్యక్షత వహిస్తారు. ముఖ్యమంత్రి రామకృష్ణరావుగారు, రిపబ్లిక్ మంత్రి శ్రీ-వి రంగారెడ్డి, మూడపాటి హనుమంతరావు, రంగపాండుగార్లు ప్రసంగిస్తారు. (పి-ఎ-ఎస్)

ఉస్మానియా మార్పిడికి వ్యతిరేకత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18

16 వ తేదీన లోకసభలో శ్రీ కృష్ణమాచార్య జోషీ విద్యాశాఖ పద్దులపై జరిగినచర్చలో మాట్లాడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయమును సేంట్రానికి మార్చడంవిషయములో హైదరాబాదు రాష్ట్ర ప్రజలు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారని చెప్పారు. అక్కడి ప్రజలు హిందీ భాషకు వ్యతిరేకముగా నుండుటే దీనికి కారణం అనుకోరాదని ఆయన నన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని ఆ రాష్ట్రానికి లేకుండ కాజేయవద్దని అక్కడి ప్రజలు కోరుతున్నారుఅనిచెప్పారు. ఈ విషయములో అక్కడి నాయకులందరు వ్యతిరేకముగానే ఉన్నారని చెపుతూ ఆ విషయమును కొన్నిరోజులవరకు పొడిగించవలసిందని ఆయన సలహా నిచ్చారు.

"భూ క్రాంతి సప్తాహం"

మెదక్, ఏప్రిల్ 18

మెదక్ జిల్లా భూదానసమితి యాజమాన్యంలో "భూ క్రాంతి సప్తాహ" సందర్భంలో భూదాన కార్యకర్తలు కాలినడక యాత్రను నిర్వహించారు.

ఈయాత్ర ఏప్రిల్ 14 వ తేదీన ప్రారంభమైనది. నిన్నటికి గజ్వేలు ప్రజ్ఞాపూర్, అక్కారవరం గ్రామాలలో యాత్ర సాగినది. 17ఎకరాల భూమి సేకరింగబడినది.

ఈ గ్రామాలలో జరిగిన సమావేశాలలో జిల్లా సమితి కన్వీనర్ రఘువీర రావు భూదాన ఆదర్శాన్ని వివరించారు.

గ్రామ ప్రతినిధుల సమావేశం

హైదరాబాద్, ఏప్రిల్ 18

శ్రీ కె. కృష్ణమాచార్యులు అధ్యక్షతన ఏప్రిల్ 15 వతేదీ నజోగింపేట దగ్గర గౌంటపూర్ పట్టిలోని గ్రామాల ప్రతినిధి వర్గముల సమావేశము జరిగినది. ఈసమావేశములో కొన్ని తీర్మానములు చేశారు- అందులో రెండవ తీర్మానమువ్యభిచార సేవాదళము, ఆదళమునకు శిక్షణ శిబిరములను నిర్వహించడం గురించి చేసినది. తెలంగాణ-ఆంధ్ర లీనీకరణను గురించి చర్చలు జరిగాయి కాని, ఆయా ప్రాంతములలో నున్న తెలుగు మాట్లాడని వారిగురించి ఏవిధముగాను చర్చించలేదని పేర్కొనబడింది. ఈవిధమైనటువంటివి రాష్ట్రాల పునర్నిర్మాణం అయినప్పటికీ ఇట్లు జరుగుతూనేఉంటాయో మోనని పేర్కొనబడింది. అందుచే జాతీయ చైతన్యాన్ని రూపుమాపి ప్రాంతీయ, మత తత్వాలను రూపుమాపుటకు తగిన వాతావరణాన్ని కల్పించవలసిందిగా తీర్మానంలో కోరింది.

ఈసమావేశములో శ్రీయుతులు వి. వీరభద్రరావు, వందేమాతరం రామచంద్రరావు పాల్గొన్నారు.

భూములు ఎక్కువగా ఉన్న జమీందారులను చెదరించుటకు, లంచములు తీసికొను ఉద్యోగముల విషయములు జాగ్రత్తలు తీసికొనుటకు 11 గురు కలిగిన ఉపసంఘమును ఏర్పాటుచేశారు-

శ్రీయుతులు జోగింపేట పట్టణ మున్సిపాలిటీ అధ్యక్షుడు బసవణియ్య, ఎస్. శివరావు, శ్రీపత్ రావు, సదాశివ శర్మ ఈసమావేశములో ఉపన్యసించారు.

పాపకొల్లు గ్రామ పంచాయతీ కమిటీ సమావేశము

పాపకొల్లు, ఏప్రిల్ 18

ఇల్లెందు తాలూకా పాపకొల్లు గ్రామ పంచాయితీ కమిటీ సమావేశము సర్పంచ్ శ్రీ ఎస్. కామేశ్వరరావుగారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశమునకు కార్యవర్గసభ్యులు పదిమందిగ్రామప్రముఖులు అనేకమంది హాజరైరి. ఈసమావేశములో గ్రామాభివృద్ధికొరకు సమష్టిగా కృషి చేయుటకు తీర్మానించిరి. మరియు జిల్లా డెవలప్‌మెంటు కమిటీవారు గ్రామములోగల మంచినీటి బావి నిర్మాణము పూనుకొన్నందులకుసహకరించిన గ్రామీణులకు కృతజ్ఞతలు తెల్పిరి. 1956-57 సంవత్సరముల బడ్జెటు సమావేశమును 24-4-56వ తేదీన జరుపుటకు నిర్ణయించిరి. ఇదే సమావేశములో గ్రామాభివృద్ధి కార్యక్రమములు సరవేర్చుటకు ఉపసంఘములు కూడా ఏర్పాటు చేయబడినవి.

చైనాకు భారత సుహృద్భావ ప్రతినిధి వర్గం

విజయవాడ, ఏప్రిల్ 18

సర్దార్ వి. ఎమ్. పణిక్కర్ నాయకత్వమున 15 మంది సుహృద్భావ ప్రతినిధివర్గము చైనాలో 30 రోజుల పర్యటనకు, ఏప్రిల్ 24 వ తేదీన కలకత్తానుండి బయలుదేరుతారు.

ఆంధ్రానుంచి విజయవాడ అడ్వొకేటు శ్రీ డి. శేషాద్రి శాస్త్రి ప్రతినిధిగా ఎన్నుకోబడ్డారు.

పాకిస్థాన్‌లో భారత మాజీ హైకమీషనర్ శ్రీ నీతారామ్, పశ్చిమబెంగాలు ప్రాంచి భారత మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డా॥ ఎ. కె. పాసు; కలకత్తా నుంచి డా॥ బి. సి. గుహా; బొంబాయి ప్రభుత్వకళాశాల ప్రిన్సిపాలు శ్రీ ఎమ్. జి. వియాస్ మొదలగువారు ప్రతినిధివర్గంలో సభ్యులుగానున్నారు.

ఈ సభ్యులు ఏప్రిల్ 26 వ తేదీన గ్రేట్ ఈస్టర్న్ హోటలులో భోజనమును పూర్తిచేసుకొని విమానములో చైనాకెళ్ళుతారు.

భూదాన సాహిత్య ప్రచార సమితి

హైదరాబాద్, ఏప్రిల్ 18

వినోబాజీ ప్రారంభించినభూదానోద్యమం భారతదేశం నలుమూలలా వ్యాపించి సర్వజన కల్యాణానికి తోడ్పడుతున్నది. భూదానోద్యమంతోపాటు సంపత్తిదాన, శ్రమదానాదులుకూడా ప్రారంభింపబడినవి. వేల కొలది కార్యకర్తలు ఈ నాడు ఈ ఉద్యమంలో పనిచేస్తున్నారు. భూదానోద్యమ రహస్యాన్ని, మూల తత్వాన్ని వివిధభాషలు మాట్లాడే ప్రజలకు తెలియజేయడానికి అఖిలభారత సర్వసేవా సంఘంవారు భూదాన సాహిత్య ప్రచారసమితిని స్థాపించియున్నారు. తెలుగులో సాహిత్యాన్ని తయారు చేసి ముద్రించుటకు ప్రజలలో వ్యాప్తం చేయడానికి ఆంధ్రదేశములో శ్రీ మోతే నారాయణగారి అధ్యక్షతను ఒక ఉపసమితి, హైదరాబాదులో శ్రీ రామకృష్ణధూత్ గారు సంరక్షకులుగా ఒక ఉపసమితి రెండు పనిచేస్తూ ఉండేవి. ఆదోనిలో ఆంధ్ర- తెలంగాణా ప్రాంతములు ఏకం కానున్నవి. కనుక రెండు ఉపసమితులు అవసరంలేదని భావించి శ్రీ వినోబాజీ సమ్మతితో సర్వసేవా సంఘంవారు ఒకే సంఘమును నియమించినారు: ఈ సంఘమునకు శ్రీ రామకృష్ణధూత్ గారు సంరక్షకులుగా, ఉండెదరు. ఈ క్రిందివారు సభ్యులుగా నియమింపబడిరి. శ్రీ మోతే నారాయణరావు, శ్రీ వేమూరి ఆంజనేయశర్మ, శ్రీ వి. వీరబ్రహ్మం, శ్రీ బిట్టిదండ్ చౌధరి, శ్రీ లోకర్సీలాల్ కతారియా, శ్రీ లవణం, శ్రీమతి మోత్కు అనంత లక్ష్మి, శ్రీ సంత ప్రతి రఘువీరరావు, శ్రీ ఉమ్మెత్తల కేశవరావు, ఆంధ్రభూదాన సంఘ ప్రతినిధి ఒకరు. ఈ సంఘ కార్యాలయం హైదరాబాదులో ప్రారంభింపబడినది. ఏప్రిల్ నెల ఆఖరులోపల నాలుగు పుస్తకాలు తెలుగులో ప్రకటింపబడగలవు. పుస్తక ప్రచురణకు సర్వసేవా సంఘంవారు ఆర్థికంగా సహాయం చేస్తున్నారు.

రాష్ట్రాల పునర్నిర్మాణ

వ్యవహారాల నిర్వహణకు డిప్యూటీ కార్యదర్శిగా నియమింపబడిన శ్రీ సి. శేషగిరిరావు గారు ఇకనుండి జాయింటుసెక్రటరీతోడాలో వ్యవహరింపబడుతారు.

త్వరలో విడుదల.

పుష్పా పిక్చర్స్ వారి

"ఇన్‌స్పెక్టర్"

(హిందీ)

తా॥ అశోక్‌కుమార్, గీతాబాలి, ప్రాణ్, మారుతి.

దర్శకత్వం:- శక్తిసామంత.

సంగీతము:- హేమంత్‌కుమార్.

శ్యామ్‌సుందర్ పిక్చర్స్ రిలీజ్.

Famous.

నేటి రాత్రి నేటి రాత్రి

నరసు స్టూడియోస్

'భలేరాముడు'

(తెలుగు)

డైరెక్షన్: వేదాంతం రాఘవయ్య.

తారలు:- *నాగేశ్వరరావు *సావిత్రి
రేలంగి ♦ పి. ఎస్. ఆర్. ♦ రమణ ♦ గిరిజ
గుమ్మడి ♦సీత మున్నగు వారు.

సాగర్ ప్యారడైజ్
హైద్రాబాద్. సికింద్రాబాద్.
రాజశ్రీ రిలీజ్.

Cima మార్కండేయ వరంగల్.

శ్రీరామనవమికి గొప్ప ఆకర్షణ.

నేడే సా॥ 3-30 గం॥ గొప్ప విడుదల.

నవకళ నికేతన్ వారి "దసర"

సంగీతము:- యస్. దత్తా. నిర్మాతలు:- రమేష్‌వ్యాస్.

తారలు.-
నిరూపరాయ్, రూప్‌కుమార్, గోప్, జాగిర్‌దార్ గజానన్, యస్. యస్. త్రిపాఠి, రూప్‌లక్ష్మి, యశోధరకట్జు.

దర్శకత్వం:- చతుర్భుజ్ దోసి.

తదుపరి మార్పు:- రాయల్ అండ్ క్రిష్ణా
హైద్రాబాద్.
రాజశ్రీ రిలీజ్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 Kc॥

Cima

నేటి రాత్రి నేటి రాత్రి

భరణీ వారి "చింతామణి" (తెలుగు)

తా॥ భానుమతి, ఎన్. టి. మారావు,
రేలంగి, రంగారావు, జమున, గుమ్మడి

దీపక్ మహల్
హైద్రాబాద్.
అజంతా
సికింద్రాబాద్.
రాజరాజేశ్వరి
వరంగల్.
ఆలిండియా ఫిల్మ్ కార్పొరేషన్
రిలీజ్.

Cima.

హైద్రాబాద్ పురపాలక సంఘము కమీషనర్ కార్యాలయము.

నోటీసు

1956 సం॥ ఏప్రియల్ 11 వ తేది నుండి మే 2 వ తేది వరకు ఓటర్లలిస్టులు ప్రజలు చూడుకొనుటకుగాను కార్యాలయము పనిచేయు అన్ని రోజులలోను ఉదయము 9 గం॥ నుండి సా॥ 2-0 గం॥ వరకు ఈ క్రింద చెప్పబడిన స్థలముల యందు ఉంచబడును.

సం॥ యం. దుర్గయ్య
కమీషనర్.

నియోజక నముదాయము.	స్థలము.
1. సోమాజీగూడ. ...	హైద్రాబాద్ పురపాలకసంఘ వార్డు ఆఫీసు.
2. కవాడి గూడ. ...	గవర్నమెంటు ప్రాథమిక పాఠశాల.
3. ముషీరాబాద్. ...	గవర్నమెంటు ప్రాథమిక పాఠశాల జమిస్తాన్‌పూర్.
4. జమిస్తాన్‌పూర్. ...	గవర్నమెంటు మాధ్యమిక పాఠశాల.
5. చికడపల్లి. ...	గవర్నమెంటు ప్రాథమిక పాఠశాల.
6. అంబర్‌పేట. ...	గవర్నమెంటు ప్రాథమిక పాఠశాల నానమైన్ ఛావుడి.
7. ఖుద్బిగూడ. ...	గవర్నమెంటు ఉన్నత పాఠశాల కాచిగూడ-
8. లింగంపల్లి. ...	జాగార్జున ప్రాజెక్టు ఆఫీసు.
9. హిమాయత్‌నగర్. ...	సోషల్ ఎడ్యుకేషన్ ఆఫీసు.
10. రాంకోట్. ...	గవర్నమెంటు ప్రాథమిక పాఠశాల క్రొత్తబజార్, రాంకోట్.
11. సుల్తాన్. ...	గవర్నమెంటు ప్రాథమిక పాఠశాల సుల్తాన్‌బజార్.
12. ఈసామియాబజార్. ...	నర్సింగ్ ఆఫీసు హెచ్.యం.సి.
13. గాలిగూడ. ...	వివేకవర్ధని బాలికల పాఠశాల (కార్యాలయము)
14. కటెలమండి ...	మోజంజాహి మార్కెట్, హెచ్. యం. సి.
15 గాంధిభవన్. ...	వాటర్‌వర్క్స్ ఆఫీసు.
16. దర్గా యూసుఫిన్ ...	అన్వారుల్- ఉలూమ్ ప్రాథమిక పాఠశాల.
17. గన్‌ఫౌండరి ...	మునిసిపల్‌కోర్టు: హెచ్.యం.సి.
18. ఖైరతాబాదు ...	(1) వార్డుఆఫీసు, హెచ్.యం.సి. (2) నర్సింగ్‌ఆఫీసు " "
19 అమీర్‌పేట్ ...	వార్డుఆఫీసు: అమీర్‌పేట్, హెచ్- యం- సి-
20- జ్యాబిలిహిల్ ...	శిశు సంక్షేమ కేంద్రము, హెచ్- యం- సి-
21 గోలకొండ ...	వార్డు ఆఫీసు హెచ్. యం-సి.
22. నాంపల్లి ...	నాంపల్లి నరాయ్ " "
23. ఆగాపుర ...	ఆగాపుర ప్రాథమిక పాఠశాల
24. బుల్లెంపల్లి ...	సి. బి. బి. పాదీఖానా.
25- అసఫ్‌నగర్ ...	పోలీసుస్టేషన్-
26- కార్వాన్ ...	తోలిబజిల్ ఎదుటఉన్న గవర్నమెంటు ప్రాథమిక పాఠశాల-
27. రాజ్‌దార్‌ఖానపేట్ ...	పశువుల దవాఖాన.
28- ముస్తఫాయిద్‌పుర ...	'ఇ' వార్డుఆఫీసు హెచ్-యం-సి-
29. నల్లకుంటి ...	గవర్నమెంటు ప్రాథమిక పాఠశాల (కార్వాన్‌లోపల)
30- మంగళ్‌హాట్ ...	మంగళ్‌హాట్ గవర్నమెంటు ప్రాథమిక పాఠశాల సీతారాంపేట్-
31- గోషామహాల్ ...	వార్డు ఆఫీసు హెచ్- యం- సి-
32- జామ్మేరాత్‌బజార్ ...	డ్రైనేజ్‌స్టోర్సు, హెచ్-యం-సి-
33- చుడిబజార్ ...	గవర్నమెంటు ప్రాథమిక పాఠశాల (కనుకబడిన తరగతులు)
34- ధూల్‌పేట్ ...	గవర్నమెంటు ప్రాథమిక పాఠశాల, జామ్మేరాత్‌బజార్-
35- సిద్దాంబర్‌బజార్ ...	గోషామహాల్ ఉన్నతపాఠశాల
36- అఫ్జల్‌గంజ్ ...	వార్డుఆఫీసు, హెచ్- యం- సి-
37- బేగంబజార్ ...	శిశు సంక్షేమ కేంద్రము- హెచ్-యం-సి-
38- సయీదాబాద్ ...	గవర్నమెంటు ప్రాథమిక పాఠశాల, సయీదాబాద్-
39- చంచల్‌గూడ ...	గవర్నమెంటు ప్రాథమిక పాఠశాల, చంచల్‌గూడ.
40- ఆజంపురా ...	ఆజంపురా వార్డు ఆఫీసు హెచ్- యం- సి-
41- యాకుత్‌పురా ...	గాంధి వాచనాలయ హెచ్. యం. సి.
42. దబీర్‌పురా ...	గవర్నమెంటు ప్రాథమిక పాఠశాల, దబీర్‌పురా.
43. మంగంమెట్ ...	వార్డుఆఫీసు హెచ్. యం. సి.
44. బాలాగంజ్ ...	ప్రాథమిక పాఠశాల, బాలాగంజ్-
45. ఏదిబజార్ ...	గవర్నమెంటు ప్రాథమిక పాఠశాల-
46- మైసారాం ...	గవర్నమెంటు ప్రాథమిక పాఠశాల-
47. ఉందాబజార్ ...	(1) వార్డుఆఫీసు హెచ్. యం- సి- (2) ప్రాథమిక పాఠశాల మార్వాడి లైబ్రరీ-
48- దూద్‌బావులి ...	మంక్షీర్‌గంజ్ స్కూల్.
49- హుసేనిఆలం ...	గవర్నమెంటు ప్రాథమిక పాఠశాల, పాతగంజ్-
50 ఖాజిపురా ...	వార్డు ఆఫీసు, ఖాజిపురా-
51- గుల్జార్‌హౌస్ ...	నానక్‌రాం కాలేజి-
52- పేట్లబురుజ్ ...	ప్రాథమిక పాఠశాల-
53- చేలాపురా ...	వార్డుఆఫీసు హెచ్.యం-సి.
54. దారుల్‌షఫా ...	కమీషనర్ కార్యాలయము హెచ్- యం- సి-
55- పురానాహవేలి ...	ధర్మవంత్ హిందీ ఉన్నత పాఠశాల-
56- పత్తర్‌గట్టి ...	పాలార్‌జంగ్ ఎస్టేట్ ఆఫీసు-
57- మొగల్‌పురా ...	వార్డు ఆఫీసు, హెచ్-యం-సి-
58- మారేడ్‌పల్లి ...	దేవిడి మహారాజా బహద్దూర్-

రేడియో

హైదరాబాద్

111.0 మీటర్లు (730 కిలోసై)

శుక్రవారం, ఏప్రిల్ 20

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి), 6-55 కార్యక్రమ వివరణ 7-00 తె. వా, 7-15 టి ఆర్. నరహరిభాగవతార్, 7-45 క- వా, 8-00 అం- వా, 8-15 హిం. వా, 8-30 ఘులామ్ మహమ్మద్ భాగ: సారంగి, 8-45 మహ్మద్ యసీన్, బృందం: కవాలి 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 తుమ్రీ, ఘజల్, గీత్ (రి), 12-50 మ. వా, 1-00 మహిళా సమాజం నిర్వహణ: వి. ఎస్. రమాదేవి నేనూ, నా వృత్తి: న్యాయవాది ప్రసంగము మొల్ల రామాయణ పఠనము గీతావళి: ఎ. మీనాక్షి దేవి బౌద్ధ మహావనితలు: క్షేమప్రసంగము వీణువు (రి) ఇష్టాగోష్ఠి 1-45 నాదస్వరం (రి), 1-50 తె. వా, 2-00 ప్రసారసమాప్తి.

సా॥ 5- 30 మహ్మద్ యసీన్, బృందం కవాలి, 5-45 ఎమ్. జనార్దన్: సితార్ మార్వ, 6- 00 మరాటీలో కార్యక్రమము, 6-30 శాస్త్రీయ సంగీత్ (రి), 6 40 స్థానిక ప్రకటనలు 6-45 గ్రామసీమ వ్యవసాయ విషయములపై మీ ప్రశ్నలకు జవాబులు గీతావళి: ఎ. మీనాక్షి దేవి, 7-00 తె. వా, 7-15 గ్రామసీమ కోళ్ళ పెంపకము: కోళ్లకు నివేశన స్థలము ప్రసంగము గీతావళి: ఎ. మీనాక్షి దేవి వార్తలు, అభిప్రాయాలు బజారు ధరలు, బజారు ధరలు, వాతావరణము, 7-45 కర్ణాటక సంగీత కచేరీ 9-00 అం. వా; 9-15 ఉ-వా, 9-30 గీతావళి: (విజయవాడనుండి రిలే) 9-15 ఎమ్. జనార్దన్: సితార్ 10-00 అమానుల్లాఖాన్: ఖయాల్ 10-30 ప్రసారసమాప్తి.

శనివారం ఏప్రిల్ 21

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి), 6-55 కార్యక్రమ వివరణ 7-00 తె. వా, 7-15 జె. నటరాజన్, 7-45 క. వా, 8-00 అం. వా; 8-15 హిం. వా; 8 30 హెచ్. ఖాన్ మస్తానా: గీత్ ఘజల్ 8-45 సుశీలా వ్యాఖ్యాన: భజన్ 9 00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 రాగ్ రంజన్ (రి), 12 50 మ. వా; 1 00 జయలక్ష్మి నారాయణ్ 1-30 వార్తావైవిధ్యం (రి) 1-50 తె. వా; 2 00 ప్రసారసమాప్తి.

సా॥ 5-30 ఎమ్. కనకదుర్గాంబ గీతావళి, 5-45 ఉపద్రష్ట కృష్ణమూర్తి పయొలిన్, 6-00 కన్నడమున కార్యక్రమము, 6-30 దాసరకృతి భు (రి), 6-40 స్థానిక ప్రకటనలు, 6-45 గ్రామసీమ పశుపోషణ విషయమున,

మరాట్వాడాకు ప్రత్యేక పి. సి. సి.

మరాట్వాడా కాంగ్రెసు నాయకుల అభ్యర్థన

హైద్రాబాదు, ఏప్రిల్ 18

నిన్నటి రోజున మరాట్వాడ ఎం. పి. లు; ఎం. ఎల్. ఏ. లు, డి. సి. సి. అధ్యక్షులు; కార్యదర్శులు సమావేశమై మహారాష్ట్రకు ప్రత్యేక రాష్ట్రీయ కాంగ్రెసుకమిటీ ఉండాలని నిర్ణయించారు.

ఈ సమావేశమునకు హెచ్. పి- సి- సి. ప్రధాన కార్యదర్శి శ్రీసావనీకర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశములో శ్రీ రామానందతీర్థ ఎం. పి- హోమ్ మంత్రి శ్రీ డి- జి. బిందు, ఆర్థిక మంత్రి శ్రీ పినాయకరావు పాల్గొన్నారు.

ఈ సమావేశములో జనరల్ ఎన్నికలు ప్రత్యేక ఎన్నికల సంఘం ఏర్పాటు అయ్యేవరకు, మరాట్వాడాలో ప్రత్యేక కాంగ్రెసుకమిటీ ఏర్పాటు చేయుటకు ఎ. ఐ. సి. సి. అంగీకరించినట్లయితే బాగుండునని ఉద్దేశించారు.

మీ ఉత్తరాలకు జవాబులు అష్టపదులు ఎ. నాగేశ్వరరావు, 7-00 తె. వా; 7-15 గ్రామసీమ, ప్రగతి నివేదిక, అష్టపదులు: ఎ. నాగేశ్వరరావు, వార్తలు, అభిప్రాయాలు, బజారు ధరలు, వాతావరణము, 7-45 హెచ్. ఖాన్ మస్తానా: గీత్, ఘజల్ 8-00 ఇండియాలో వ్యవసాయం: వి. సుబ్బరాజు ప్రసంగం, 8-15 సుశీలావ్యాఖ్యాన: భజన్, 8-30 అంధోనీ మాత్యూస్: గీత 8-45 హెచ్. ఖాన్ మస్తానా: ఘజల్, 9-00 అం. వా; 9-15 ఉ. వా; 9-30 వాద్య సమ్మేళన్, 9-45 హసన్ మహమ్మద్: స్వరమండల్, 10-00 జె. నటరాజన్ 10-30 ప్రసార సమాప్తి.

అసెంబ్లీకి నరవానె ఎన్నిక

బొంబాయి, ఏప్రిల్ 17

బొంబాయి ప్రభుత్వ మాజీ ఉపమంత్రి డా॥ టి- ఆర్- నరవానె రాష్ట్ర శాసనసభకు ఎన్నికైనట్లు నేడు ప్రకటించబడింది.

డా॥ నరవాని మరి కొందరితో కలసి సంయుక్త మహారాష్ట్రంలో బొంబాయినగరాన్ని చేర్చనందుకు నిరసనగా రాజీనామాలు యివ్వడం పాఠకులకు విదితమే-

---

రాంకోటిలో శ్రీరామనవమి ఉత్సవం

హైద్రాబాద్, ఏప్రిల్ 18

19-4-56 సంవత్సర మధ్యాహ్నము 12 గంటలకు రాంకోట్ హనుమాన్ మందిరములో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవము జరుగును.

రాత్రి 8 గం॥ నుండి బస్తీవారి బాలబాలికలచే నృత్యములు, పాటలు మొదలగు వినోద కార్యక్రమములు జరుపబడును.

పూజానృత్యము కుమారి బి. రంజనా పేటకాని మరియు కథక్ నృత్యము పి. డి. ఆశీర్వాదము, నటేశ మరియు జాలరి నృత్యము యస్. ఆర్. గోపాల్‌రావ్, శాంతి మాతా నాట్యము సి. వెంకట్ మరియు బి. రంజనా, కిసాన్ నృత్యము కె. శంకర్ మరియు సి వెంకట్, శ్రీసీతారామాంజనేయ సమాజము వారిచే. గీత్ పాటలు, కుమారి ప్రభావతి, బి. నారాయణ, యస్. బాబూరావ్ సచ్చిదానంద్. తబలా బి. శ్రీరాములు. జార్జి.

నిలోఫర్ ఆసుపత్రిమూడవ వార్షికోత్సవము, ఏప్రిల్ 21 వ తేదీన సాయింత్రము 4 గంటలకు ఆసుపత్రి ఆవరణలో హైదరాబాదు ఆరోగ్య శాఖ మంత్రి నవాబ్ మెహిదీ నవాజ్‌జంగ్ బహదూర్ అధ్యక్షతన జరుగును. ఈ కార్యక్రమములో ఆటల పోటీలు, పిల్లల పార్టీలు, విందు మొదలయిన ఏర్పాట్లు గలవు.

అదృశ్య మానవుడు!

హైద్రాబాదు, ఏప్రిల్ 18

ముఖముమీద గుడ్డను కప్పుకొని ఇండ్లలోదూరి మాయమవుచున్న 19 సంవత్సరముల యువకుడు పోలీసుల వారినుండి తప్పించుకొంటూ అందరినీ కంగారు పెట్టుచున్న సంఘటన తెలియవచ్చింది.

పోలీసులు ఎంతశ్రద్ధతో రాత్రింబవళ్ళు పరిశీలించి చూస్తున్నను వారి వారినుండి ఈయువకుడు ఒక్కొక్కసారి మునుగుతో కనిపించి తప్పించుకొని తిరుగుచున్నాడు. ఒకరోజున ఈ మునుగు యువకుడు రహస్యముగా నిచ్చెనమీద ఎక్కి విద్యుద్దీపమును మార్చుచుండగా పరిశీలన చేయుచున్న పోలీసు చూసెను తరువాత ఫ్యూజు తీగను కోసి వేసి యువకుడు ఆయింటి మీనున్న అలమారును కొట్టుచుండగా, ఆ యింట్లో వారందరు ఆ శబ్దము విని ఆ ప్రదేశమునకు వెళ్ళారు. దీనివలన ఆ మునుగు మనిషి ఇంటిలోనికి చొరబడి వెళ్ళిపోయాడని తెలియుచున్నది. ఒకరోజు రాత్రి ఆ యువకుడు పోలీసు తన వెనుకవచ్చుటకు వీలులేకుండ ఇంటి చూరులోనదూరాడు. తరువాత ఆ ప్రదేశము నుండి రాళ్ళు వరునగా బయటకు విసరబడ్డాయి. రాళ్ళు ఎందుకు విసిరావు అని ఆ యువకుని అడుగగా "నాకు అక్కడ పిల్లి కనపించినది దానిని బయటకు కొట్టుటకు రాళ్ళు విసిరాను" అని జవాబుచెప్పాడు.

ఆ సమయములో ఆ యువకుని దురదృష్టము కొద్దీ అతని సంచీలోనుంచి ఒక పిల్లి బయటకు రాగా పోలీసుచూసి అప్పటివరకు కథను నడుపుచున్న నేరస్తునికనుగొన్నాడు.

(ఎ-ఎన్-ఎస్)

ఆఖరి రోజు.

రత్నదీప్ పిక్చర్స్ "జైత్రి"

తారాగణం:- నిమ్మి, ప్రదీప్‌కుమార్, జయంత్, లలితాదేవి, జీవన్ మొ॥

ప్రభాత్ హైద్రాబాద్. రాజేశ్వర్ సికింద్రాబాదు.

(Cima.) రాజశ్రీ రిలీజ్.

నేడే సా॥ 2-30 గం॥ గొప్ప విడుదల.

భారతాధ్యక్షునిచే ప్రథమబహుమానము పొందిన చిత్రం

"విధి విలాసము" (తమిళము)

తెలుగు వ్యాఖ్యానముతో.

తా॥ నాగయ్య, యస్. వరలక్ష్మి, పద్మిని, సివాజి, గణేశన్.

రాజేశ్వర్ సికింద్రాబాద్.

చమియా రిలీజ్.

రేపే సా॥ 3-30 గం॥ గొప్ప విడుదల.

ప్రతి హిందూ గృహమందు ప్రతి హిందూ స్త్రీచే ఆరాధించబడిన పౌరాణిక గాథ.

యం. యస్. గిటివారి

'మహాసతి సావిత్రి'

తా॥ నిరూపరాయ్, మహిపాల్, ఉమాకాంత్, అంజలీదేవి, యస్. యన్. తిపాతి.

ప్రభాత్ హైద్రాబాద్. చిత్ర సికింద్రాబాద్.

(Trupix) ఫిలిమ్ షో రిలీజ్.

మహత్తర పండుగ ఆకర్షణీయ చిత్రము.

కుటుంబముల నిత్యజీవితమును చిత్రించబడిన గాథ.

AVM PRODUCTIONS

ఏ. వి. ఎమ్. వారి

'భాయ్-భాయ్'

తా: అశోక్‌కుమార్, కిషోర్‌కుమార్, నిమ్మి, నిరూపరాయ్, శ్యామ, డేవిడ్, ఓంప్రకాష్.

సంగీతము:- మదన్ మోహన్.

దర్శకత్వము:- ఎం. వి. రామన్.

త్వరలో మీఅభిమాన థియేటరులయందు వచ్చుచున్నది.

మెసర్స్:- కర్నాటక్ ఫిలిమ్స్ విడుదల.

Trupix.

---

5 వ అద్భుత వారము.

మధురఘట్టములు, ఇంపైన పాటలతో నిండిన వినోదరస చిత్రము.

భగవాన్ బ్రదర్స్ వారి

'భాగమ్-భాగ్'

తారలు: కిషోర్‌కుమార్, శశికళ, న్యూఢిల్లీ విశ్వాస్ భగవాన్, బద్రిప్రసాద్, తివారి.

సంగీతము: ఓ. పి. నాయర్. దర్శకత్వం: భగవాన్.

జమ్‌బుద్ మహల్ హైద్రాబాద్. కమల్ హైద్రాబాదు.

ప్యారమౌంట్ సికింద్రాబాద్.

నేడు 3-30; గం॥ ప్రత్యేక మ్యాటిని.

(Turpix.) (జి. యస్. డి. రిలీజ్.)

వివాహముల కొఱకు మా నూతన ఆకర్షణీయమైన చీరెలు

ఫైషన్స్ పార్క్ లేన్ (ఫోన్ 62581) సికందరాబాద్

అన్ని రకములలో దొరుకును.

A.A.

---

10 వ మహత్తర వారము

సున్ని ఆర్ట్ ప్రొడక్షన్స్

'ఉడన్ ఖటోల'

తా: దిలీప్‌కుమార్, నిమ్మి, సూర్యకుమారి, ఆగ, జీవన్, రూప్‌మాల, టమ్‌టమ్.

సంగీతము:- నౌషాద్:

ప్యాలెస్ హైద్రాబాద్.

నేడు 3-30 గం॥ ప్రత్యేక మ్యాటిని-

(Trupix) సికింద్రాబాద్ పిక్చర్ సర్క్యూట్ విడుదల.

రేపు సా॥ 3-30 గం. గొప్ప విడుదల

శ్రావ్యమైన సంగీతము, అద్భుత నృత్యములు మధురమైన ఘట్టములతో నిండిన మహత్తరగాథ.

ఝనక్ - ఝనక్ - పాయల్ బాజేలో ప్రఖ్యాతి వహించిన

గోపీకృష్ణ నృత్యములు.

సి. ఎమ్. త్రివేది 'పన్నా'

సమర్పించు.

తా॥ పూర్ణిమ, రూప్‌మాల, చంద్రశేఖర్, కమల్ సఫ్రి, తివారి, మారుతి.

దర్శకత్వము:- మోహన్ సిన్హా.

సంగీతము:- ఎస్- ఎన్- త్రిపాఠి



స్టేట్ హైద్రాబాద్ మినర్వా సికింద్రాబాద్ జియా మల్లేపల్లి

(Trupix) డొమినియన్ ఫిలిమ్స్ విడుదల.

Edited printed Published by N- Narotham Reddy M.A.
at the Golkonda publications Ltd Hyderabad